విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 1, సెప్టెంబర్ 2023

## బస్సుయాత్రను జయప్రదం చేద్దాం
### ఏపీ మహిళా సమైక్య

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : రాష్ట్రాన్ని రక్షించండి- దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సిపిఐ పార్టీ చేస్తున్న బస్సు యాత్రను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని ఏపీ మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి పిలుపునిచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి , రైతుల పై నల్ల చట్టాలు, నిరంకుశిత విధానాలు, మణిపూర్ ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రజలను మేల్కొల్పుతూ.. యాత్రను చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పార్వతీ ప్రసాదు, పద్మావతి నగర అధ్యక్షురాలు జానకి ,రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి శారద, నగర ఉపాధ్యక్షురాలు యశోదమ్మ పాల్గొన్నారు.

## కార్పొరేట్,శక్తులకు కొమ్ముకాస్తున్న వైసీపీ ప్రభుత్వం

▸రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం
▸2024 ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సాగనంపుదాం

విశాలాంధ్ర - శింగనమల : మండల కేంద్రంలోని రామాలయంలో గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శింగనమల మండల సమితి జనరల్ బాడీ సమావేశం సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి, రైతుసంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్పయాదవ్‌లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ పేరుతో అధికారం చేపట్టి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల నడ్డి విరుస్తున్నారని, నిత్యవసర వస్తువుల ధరలు అమాంతంగా పెంచి ప్రజలపై పెను భారం మోపారని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, విద్యుత్ చార్జీలు, సర్చార్జీలు, అనేకమార్లు పెంచి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తు న్నారన్నారు. కేంద్రం నుండి 6000 రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 7500 రూపాయలు మొత్తం 13,500 రూపాయలను రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేశారని మండిపడ్డారు. రైతుల వ్యవసాయ బోరుబావులకు మీటర్లు అమర్చి రైతు మెడలకు ఉరితాళ్లు బిగిస్తున్నారని మండిపడ్డారు. ఎరువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, రైతు ఎరువులను కొనలేని స్థితిలో కొట్టుమిట్టాడు తున్నాడన్నారు. రైతు దేశానికి వెన్నెముక వంటివాడని, రైతు లేనిదే రాజ్యం లేదని ప్రగల్బాలు పలికి పీఠమెక్కిన తర్వాత రైతు పీకలు నొక్కాడన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మధు యాదవ్, రాము, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మునిస్వామి, చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు మధు, వెంకటరెడ్డి, నారప్ప, రూప్లా నాయక్, లక్ష్మీ రంగయ్య ఓబిరెడ్డి, రామ సుబ్బారెడ్డి, ముని, స్వర నాగప్ప, వివిధ గ్రామాల సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలపై సమర శంఖం పూరిద్దాం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ప్రజా, రైతు సంక్షేమాన్ని కాలరాస్తూ గిరిజన,అటవీ హక్కులను హరించి వేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సమర శంఖం పూరించాలని సీపీఐ అనుబంధం ఎపి గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకుడు రామాంజినేయులు పిలుపు నిచ్చారు.ఈమేరకు గురువారం కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో సమాఖ్య నాయకులతో కలసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సిపిఐ రాష్ట్ర నాయకత్వం చేపట్టిన బస్సు యాత్ర ను అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బస్సు యాత్ర సెప్టెంబర్ 3 నఅనంతపురం జిల్లాకు రానుందని అన్నారు.అదే రోజు సాయంత్రం 4 గం లకు జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుంద న్నారు.ప్రజా చేత్రంలో సీఎం జగన్ చేస్తున్న అన్యాయాలను బస్సు యాత్రతో ప్రజలను మేల్కొలిపి చైతన్య పరిచే విధంగా

సీపీఐ రాష్ట్ర నాయకత్వం కార్యాచరణ రూపొందించింద న్నారు. రాష్ట్రంలో విశాఖ ఉక్కు ప్రైవే టీకరణను ఆపాలని, పోలవరం ప్రాజెక్టు ఎత్తును పెంచేందుకు అధిక నిధులు రాబట్టాలన్నారు. అమరావతిలోనే రాజధాని నిర్మాణం చేపట్టాలని వెనకబడిన వర్గాలకు చేయూతనిచ్చి వారి అభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎపి గిరిజన సమాఖ్య సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ గోవింద్ నాయక్,నాయకులు కృష్ణ నాయక్, గజ్జల రవీంద్ర, రమణ నాయక్, చంద్ర శేఖర్, మీటు నాయక్, పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర -తాడిపత్రి: ఎర్రగుంటపల్లి, తేరన్న పల్లి తదితర గ్రామాలకు మంచినీటి సమస్యను పరిష్కరించాలని సర్పంచులు యుగంధర్, రవిచంద్ర చౌదరి గురువారం తాసిల్దార్ మునివేలుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయిబాబా పథకం కింద తమ గ్రామాలకు మంచినీటి సరఫరా చేస్తున్నారు. కానీ గత వారం రోజుల నుండి సత్య సాయి బాబా మంచినీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులు వారికి రావలసిన జీతభత్యాలు, సమస్యల పైన సమ్మె చేస్తున్నారు. దీంతో మా గ్రామాలకు నీటి సరఫరా నిలిచి పోవడంతో గ్రామాల్లోని ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మా గ్రామాలకు నీటి సమస్యను పరిష్కరించి, సత్య సాయి బాబా మంచి నీటి సప్లై కార్మికులకు వారి సమస్యలను పరిష్కరించే మార్గం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## రైతులకు తారుపాళ్ళు, స్ప్రేలు పంపిణీ

విశాలాంధ్ర -ఉరవకొండ: ఉరవకొండ మండలంలోని నేరమెట్ల, బుధగవి, వ్యాసాపురం, వెలుగొండ గ్రామాలలోనే 50 మంది రైతులకు 50% సబ్సిడీతో తారుపాలు మందు పిచ్చికారి చేసే స్ప్రేలు గురువారం స్థానిక ఆర్బికే కేంద్రం వద్ద ఎంపీడీవో అమృతరాజు రైతులకు పంపిణీ చేశారు. జాతీయ ఆహార భద్రత పథకం కింద మంజూరైన వీటిని రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరమెట్ల గ్రామ సర్పంచ్ యోగేంద్ర రెడ్డి, ఆర్ బి కే సిబ్బంది లక్ష్మీదేవి, షేక్ షఫీ ఉల్లా,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను క్రీడల్లో మెరికల్లా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర -రాప్తాదు: పీడీలు విద్యార్థులను క్రీడల్లో మెరికల్లా తీర్చిదిద్దాలని ఎంఈఓ సూచించారు. రాప్తాడు జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం రాప్తాడు నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశం విజయవంతంగా ముగిసింది. ముఖ్యఅతిథిగా జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సుగుణాబాయి హాజరయ్యారు. ఈ సమావేశంలో హెచ్ఎం బి. నరసింహులు మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు క్రీడలలో నైపుణ్యాలు పెంపొందించాలన్నారు. సుగుణాబాయి మాట్లాడుతూ ప్రభుత్వం పీడీలకు అందించిన ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకొని తమలో ఉన్న నైపుణ్యాలను మెరుగుపరచుకుని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు వ్యాయామ విద్య ఉన్నతికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పిడి రాజశేఖర్ రెడ్డి, ఎన్ కేశవ మూర్తి రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించారు.

## డాక్టర్ ఏపీ నరసింహారావు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఫార్మకాలజీ విభాగపు సహాయ ఆచార్యులు డాక్టర్ ఏపీ నరసింహారావు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ను స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ అనంతపురం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ శ్రీదేవి మరియు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ఏపీ జి డి ఏ అధ్యక్షులు డాక్టర్ రామస్వామి నాయక్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇన్చార్జ్ సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం ,వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్, మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ నాగరత్నమ్మ, ఏపీజీడిఎ సభ్యులు డాక్టర్ వైఎంఎస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి 9 గంటల విద్యుత్తు ఇవ్వాలి

విశాలాంధ్ర -రాప్తాదు: వ్యవసాయానికి 9 గంటల విద్యుత్తును సరఫరా చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాల రంగయ్య, ఓ నల్లప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై చేపట్టిన పాదయాత్ర గురువారం రాప్తాడు మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎండిపోతున్న పంట పొలాలకు రూ. ఎకరాకు 50 వేలు రూపాయలు పంట నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలు నివారించాలని విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని రైతుల మోటార్లకు మీటర్లు బిగింపు ఆపాలన్నారు రైతుల పంటలకు పగలు ఐదు గంటలు, రాత్రి నాలుగు గంటలకు సరిపడా చేయాన్నారు. బ్యాంకుల్లో ఉన్న రైతుల అప్పులను తక్షణమే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు టి రామాంజనేయులు, చంద్రశేఖర్ రెడ్డి, రాప్తాడు మండల నాయకులు పుష్పరాజు, శ్రీనివాసులు, పోతులయ్య పుల్లన్న, నాగేంద్ర, గాండ్లపర్తి పోతలయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్ రైటర్ల నిరసన...

విశాలాంధ్ర -ఉరవకొండ: డాక్యుమెంట్లు రూపకల్పన విధానాన్ని ఆన్లైన్లో ప్రభుత్వం తీసుకురావడాని నిరసిస్తూ గురువారం రెండవ రోజు ఉరవకొండ లో స్థానిక రిజిస్టర్ కార్యాలయం ముందు డాక్యుమెంట్ రైటర్లు మరియు వెండర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానానికి నిరసనగా రెండు రోజులపాటు తాము పెన్డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపామన్నారు.ఆన్లైన్ లోనే డాక్యుమెంట్ను తయారు చేసుకుని చలానా చెల్లించి టైం స్లాట్ ఏర్పాటు చేసుకుని రిజిస్ట్రేషన్ కార్యాలయం లోనూ గ్రామ,వార్డు సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకునే విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.దీనివల్ల అమ్మకం దారులను కొనుగోలు దారులను కూడా మోసం చేసే అవకాశాలు ఎక్కువ ఉన్నాయన్నారు. అంతేకాకుండా ఈ కొత్త విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వం డాక్యుమెంటరీ రైటర్ల కడుపు కొడుతుందని వారు ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా నూతన విధానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మాన్యువల్ స్కావెంజర్స్ ను గుర్తించేందుకు సర్వే చేపట్టాలి

### జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ ను గుర్తించేందుకోసం సర్వే చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాన్యువల్ స్కావెంజర్స్ వ్యవస్థ నిర్మూలనపై మున్సిపల్ కమిషనర్ లు, జిల్లా పంచాయతీ అధికారి మరియు సంబంధిత అధికారులతో జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం - 2013 ప్రకారం జిల్లాలో ఎంతమంది మాన్యువల్ స్కావెంజర్స్ ఉన్నారా, ఉంటే ఎంతమంది ఉన్నారు అనే దానిపై సీరియస్ గా సర్వే నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ, పబ్లిక్ ప్రాంతాల్లో ఎవరైనా మాన్యువల్ స్కావెంజర్స్ ఉన్నారా, ఉంటే ఏం చేస్తున్నారు, ప్రభుత్వం నుంచి వారికి ఎలాంటి సదుపాయాలు కల్పించాలి అనేది గుర్తించాలన్నారు. వారం పది రోజుల గడువులోపు సర్వే రిపోర్ట్ అందజేయాలని ఆదేశించారు. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు ఆయా మున్సిపాలిటీలలో కొత్తగా భవనాల ప్లాన్ అప్రూవల్ ఇచ్చేటప్పుడు మరుగుదొడ్డికి గుంతలు తవ్విస్తున్నారా లేదా అనేది పరిశీలించాలన్నారు. డ్రైనేజీలకు మరుగుదొడ్డి పైప్ లైన్ కనెక్షన్ ఇచ్చి ఉంటే అలాంటి వారిపై పెనాల్టీలు వసూలు చేయాలన్నారు. సర్వే పూర్తి చేసి గుర్తించిన వారు గౌరవంగా బతికేందుకు ప్రభుత్వం నుంచి పునరావాసం, ఆర్థిక సహాయం కల్పించేలా చూడాలన్నారు. సఫాయి కర్మచారులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గైడ్లైన్స్ ప్రకారం వారికి మాస్క్, గ్లౌజులు, షూలు, ఆయిల్, సోప్, హెల్మెట్, సేఫ్టీ ప్యాక్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, తదితర 44 రకాల భద్రతా పరికరాలు, సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి రామిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, డీపీఓ ప్రభాకర్ రావు, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి దేవి, ఎల్డిఎం సత్యరాజ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుజాత, విజిలెన్స్ కమిటీ మెంబర్ పెన్నోబులేసు,మున్సిపల్ కమిషనర్ లు, వివిధశాఖల అధికారులు, పాల్గొన్నారు.

## గాయత్రి డైరీ యాజమాన్యాన్ని రూ.6కోట్లు డిమాండ్ చేసింది నిజం కాదా...?

### - ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులకు సునీత ప్రశ్న

విశాలాంధ్ర - రాప్తాదు : రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుల దౌర్జన్యాలకు అడ్డూఅదుపు లేకుండా పోయిందని మాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజమెత్తారు. నారా లోకేష్ చేపట్టిన యోగలం పాదయాత్రకు మద్దతుగా సంఘీభావంగా చెన్నేకొత్తపల్లిలో గురువారం పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్ర చేశారు. ఆమె మాట్లాడుతూ గాయత్రి డైరీ ఏర్పాటు చేయాలంటే యాజమాన్యం ఎమ్మెల్యే సోదరులకు రూ.6కోట్లు ముట్టజెప్పాలని డిమాండ్ చేశారని విమర్శించారు. రాప్తాడు సమీపంలో ఏపీఐఐసీ ద్వారా ఇదే ప్రభుత్వంలో మంత్రి పెద్దిరెడ్డి సహకారంతో గాయత్రి డైరీ కోసం 12.70ఎకరాలు రైతుల నుంచి సేకరించారన్నారు. అయితే ఇప్పటి వరకు దానికి పరిహారం ఇవ్వలేదన్నారు. రైతులు ఒరిజనల్ డాక్యూమెంట్లు ఇవ్వలేదని కారణాలు చెబుతూ రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇటు డైరీ ఏర్పాటుకు రూ.2కోట్లు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. కానీ ఇప్పుడు భూమి చదును చేస్తుంటే ఎమ్మెల్యే సోదరులు రాజశేఖర్ రెడ్డి, చందులకు కూడా చెరో రూ.2 కోట్లు ఇవ్వాలంటూ వారిని అడ్డుకున్నారన్నారు. రూ.4కోట్లు ఇస్తే కానీ పనులు చేయనివ్వమని బెదిరించారన్నారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి చెప్పినా ప్రయోజనం లేదని రాప్తాడు ఎమ్మెల్యే అభివృద్ధికి అడ్డుకొని తన స్వలాభం కోసం తన సామాజిక వర్గాన్ని కూడా లెక్కచేయకుండా ధనార్జనే ధ్యేయంగా దందాలు చేస్తున్నారని ఆరోపించారు. రైతులు పక్షాన అంటూ చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో ఒక వైసీపీ నాయకుడు ప్రజలు నడిచే మెయిన్ రోడ్డును కూడా కబ్జా చేసి ఇళ్లు నిర్మించుకుంటున్నారంటే వీరి దౌర్జన్యాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ వైసీపీ నాయకుల దౌర్జన్యాలు ఇక ఎన్నో రోజులు సాగవని వచ్చేది తెలుగుదేశం పార్టీనేనని ఎవరూ భయపడవద్దన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-కణేకల్లు: మండలంలోనీ హులికేరా గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరయ్యారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటింటా వెళుతుంటే ప్రతి ఒక్కరూ అమ్మఒడి వచ్చింది అంటున్నారు. ఎప్పటినుంచి వస్తుందంటే జగనన్న వస్తున్నప్పటి నుంచి వస్తుందని ప్రజలు పేర్కొంటున్నారన్నారు. చేయూత వస్తుందంటే ఎప్పటినుంచి వస్తుందంటే జగనన్న ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి మాకు వస్తుందని ప్రజలు తెలిపారు. అదేవిధంగా టిడిపి ప్రభుత్వంలో ఏ పథకాలు కూడా లేవని వారు అన్నారు. కాబట్టి రాబోయే రోజుల్లో ఈ పథకాలన్నీ కొనసాగాలి అంటే కేవలం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటే తప్ప ఇవి కొనసాగుతా యని ప్రభుత్వ విప్ కాపు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ సీపీ నాయకులు,కార్యకర్తలు, అధికారులు, పాల్గొన్నారు.

## సంచార జాతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్రంలో సంచార జాతుల యొక్క అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని సంచార జాతుల కులాల సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం ఉరవకొండలో సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంచార జాతుల కులాలను రాజ్యాంగంలో చేర్చి తమ జాతి ప్రజల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. వెనుకబడిన తమ జాతిని ప్రత్యేకంగా గుర్తించి అన్ని రంగాల్లో కూడా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ వెనకబడిన కులాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఏర్పాటు చేయని విధంగా ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి చైర్మన్ మరియు డైరెక్టర్లు కూడా నియమించడం జరిగిందన్నారు. వెనకబడిన కులాల అభివృద్ధికి సీఎం ఎనలేని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు రేగాటి నాగరాజు, మాజీ ఎంపీపీ సంకరత్నమ్మ, సంచార జాతుల యొక్క కులాల సంఘం నాయకులు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు సంచార జాతర వారు ప్రత్యేక వేషధారణలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

## పెళ్ళికి పదివేలు ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండలం తరిమెల గ్రామానివాసి భూమిపోగుల లక్ష్మిదేవి భూమిపోగుల రామక్రిష్ణ కుమారుడు రామాంజనేయులు వివాహానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం, వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటి అధ్యక్షులు కుమార్, పుల్లయ్య, సుశర్మ, సోము నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండగడుదాం

విశాలాంధ్ర - శెట్టూరు : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండగడదాం మాజీ శాసనసభ్యులు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరావు చౌదరి పేర్కొన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగలం పాదయాత్ర 200 వ చేరుకొని విజయవంతముగా పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం పాదయాత్రకి సంఘీభావం తెలుపుతూ మండల పరిధిలో బసంపల్లి గ్రామం నుండి శెట్టూరు మండల కేంద్రం వరకు పాయత్ర చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర కు ప్రభుత్వం ఎన్ని అడ్డంగా సృష్టించిన వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్ణయాలకు త్వరలో బుద్ధి చెప్తామని, టిడిపి పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో ప్రజల మంచి ఆదరణ వచ్చింది. రాబోయే రోజుల్లో టీడీపీని ఆశీర్వదించి పార్టీ విజయం కృషి చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు మారుతి చౌదరి, టీడీపీ సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, ఆర్ జి శివశంకర్, డి ఎన్ మూర్తి, మాజీ జెడ్పిటిసి గురు ప్రసాద్, తిప్పారెడ్డి, రంగప్ప, జయరాములు, పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవే...మాధవ సేవ
### బిరెయిన్ బో స్కూల్ కు ఫ్రిడ్జ్ వాటర్ ఫిల్టర్ వితరణ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: నగరంలోని పోలీస్ ట్రైనింగ్ కాలేజీకి సమీపంలో ఉన్న రెయిన్ బో గర్ల్స్ వసతి గృహంలో బాల బాలికలకు 30 వేల రూపాయలు విలువ చేసే ఫ్రిడ్జ్ మరియు వాటర్ ఫిల్టర్ ను నగరంలోని ప్రముఖ డాక్టర్ దంపతులు డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ స్వాంతన దుర్గాప్రసాద్ లు తన కూతురు తీర్థ సౌరవి చేతుల మీదుగా బాల బాలికలకు గురువారం అందజేశారు. డాక్టర్ స్వాంతన దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని అనాథ బాలబాలికలకు తమ వంతు సాయం ప్రతిసారి చేస్తుంటామని వారు తెలిపారు.

## సంఘీభావ పాదయాత్రకు తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-కణేకల్లు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 200 రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం రాయదుర్గం పట్టణంలో మాజీ మంత్రి,పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు అధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. అలాగే రాయదుర్గం నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో కనేకల్ మండల క్లస్టర్ ఇంఛార్జి రైస్ మిల్ ఆనంద్, మండల కన్వీనర్ లాలెప్ప, కలకుర్తి సుదర్శన మాట్లాడుతూ రాయదుర్గం నియోజక వర్గం అభివృద్ధి చెందాలి అంటే మన కాలువ శ్రీనివాసులు కచ్చితంగా గెలిపించుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పై ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ శ్రీ కాలువ శ్రీనివాసులుని మళ్ళీ 2024 లో అత్యధిక మెజార్టీ తో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమానికి కనేకల్ మండలం నుండి పెద్ద ఎత్తున , వివిధ గ్రామ ముఖ్య నాయకులు. కార్యకర్తలు, హాజరు కావడం జరిగింది.

## అభివృద్ధి పనులకు భూమిపూజ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మేజర్ పంచాయతీ పరిధిలో రూ. 25లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు గురువారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి భూమిపూజ చేశారు.లక్ష్మీ నరసింహ స్వామి కాలనిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చిన రూ. 20 లక్షల నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు బాలికల గురుకుల పాఠశాల(సాయి నగర్), వాల్మీకి కల్యాణ మండపం వెనుక 15 ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షలతో నిర్మిస్తున్న పైప్ లైన్ పనుల నిర్మాణానికి పూజలు నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రోడ్డు,డ్రైనేజీలు, పైపు లైన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఇప్పటికే రూ.7 కోట్లతో సిసి రోడ్లు,డ్రైనేజీ పనులు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర - శెట్టూరు : మండల పరిధిలో చింతర్లపల్లి గ్రామంలో గురువారం పశు వైద్యాధికారి డాక్టర్ సాయి సుమంత్ ఆధ్వర్యంలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు సోకే ముద్ద చర్మ వ్యాధిపై పాడి రైతులకు కల్పించారు. పశు సంవర్ధకశాఖ సహాయకులు ఎర్రి స్వామి మాట్లాడు తూ పశువులకు సోకే ముద్ద చర్మ వ్యాధిపై పాడి పరిశ్రమ రైతులకు అవగాహన కల్పించారు. పాడి పశువులలో సూక్ష్మాతి సూక్ష్మమైన వైరస్ సోకితే శరీరమంతా చర్మంపై బొబ్బలు వ్యాపిస్తాయన్నారు. ఈ వ్యాధి వల్ల పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోతుందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో పశువులకు ముద్ద చర్మ వ్యాధి దాదాపు 150 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ సహాయకులు గోవిందప్ప, సాయి కూమార్, గోపాలమిత్ర రమేష్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై ఉలవల పంపిణీ

విశాలాంధ్ర - యాడికి : రాయితీపై ఉలవలు పంపిణీ చేపట్టనున్నట్లు మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో రైతుల మేలుకొరకు 80 శాతము రాయితీపై ఉలవలు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ పథకానికి ప్రస్తుత ఖరీఫ్ లో ఎటువంటి పంట సాగు చేయని వారు మరియు పంట వేసి వర్షా బావ పరిస్థితుల్లో తీసివేసిన వారు మాత్రమే అర్హులని తెలిపారు కావలసిన రైతులు తమకు సంబంధించిన రైతు భరోసా కేంద్రంలో పేరు నమోదు చేసుకొని ఉలవ విత్తనాలు పొందవచ్చు అని తెలిపారు. 10 కేజీల బస్తా రాయితీ పోను 210 రూపాయలు చెల్లించాలని తెలిపారు. అలాగే త్వరలో జొన్నలు కూడా ప్రభుత్వం ఇచ్చే అవకాశం ఉన్నదని వాటిని కూడా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బ్యారికేడ్లను ట్రాఫిక్ పోలీసులకు అందజేత

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: నాగార్జున సిమెంట్ కంపెనీ సేల్స్ ఆఫిసర్ వినోద్ కుమార్ రెడ్డి, సీనియర్ మేనేజర్ సాంబ శివారెడ్డిలు వీటిని గురువారం ట్రాఫిక్ సి.ఐ వెంకటేష్ నాయక్ కు అందజేశారు. 20 నూతన బ్యారికేడ్లను అందజేయడం ముదావహమని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో పోలీసులకు సహకరించి అందజేసిన నాగార్జున సిమెంట్ కంపెనీ యాజమాన్యానికి జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు , డీఎస్పీ ప్రసాదరెడ్డిలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాగులకట్ట 18వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని స్థానిక నారాయణ స్వామి కాలనీ నందు ఏర్పాటుచేసిన నాగులకట్ట18వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథులుగా వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు అవుకు నాగరాజు, గౌడ్డుమర్రి రామమో హన్,వార్డు సభ్యులు బాలపెద్దయ్య,వైసిపి నాయకులు జెసి నారాయణరెడ్డి,కోట చౌదరి,దూద్ వలి,చెన్న రంగనాథ,గుండా వెంకటనారాయణ స్వామి, చిన్న చౌడయ్య, పురుషోత్తం, పాల్గొన్నారు.